## క్లుప్తంగా

### ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం



కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల

**కొండపి:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ ఫైనల్ పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ మామిళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు చెందిన 329 మంది ప్రథమ సంవత్సరం పరీక్షలు, 301 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బి.కాశీరత్నం డిపార్టుమెంటల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

### శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షుడు

**మద్దిపాడు:** మండలంలోని చిమట సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు మాకినేని వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్బీకేల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని రైతులంతా వినియోగించుకోవాలని సూచించారు. క్వింటా శనగలకు ప్రభుత్వం రూ.5,330 మద్దతు ధర ఇస్తోందని తెలిపారు.

### బాధిత రైతులకు పరామర్శ



రైతులను పరామర్శిస్తున్న నాయకులు

**పామూరు:** మండలంలోని రజాసాహెబ్‌పేటలో జరిగిన ప్రమాదంలో బేళ్ల దశలో ఉన్న రూ.40 లక్షల మేర పొగాకు సోమవారం దగ్ధమైంది. నష్టపోయిన రైతులను ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాలతో ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి పలువురు రైతులతో మాట్లాడి అన్ని విధాలా పరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



సీఎస్‌పురంలో పోలింగ్ సరళిపై నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బుర్రా



పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తున్న కదిరి బాబూరావు, రాణి దంపతులు



పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ శ్రేణులు

**కనిగిరి రూరల్:** ఎమ్మెల్సీ ఎన్నికలు కనిగిరిలో సాధారణ ఎన్నికలను తలపించే విధంగా జరిగాయి. కనిగిరి పట్టణంలోని ఆరు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు బూత్‌లు, జూనియర్ కళాశాలలో రెండు బూత్‌లు నిర్వహించారు. మొత్తం నాల్గు పట్టభద్రుల పోలింగ్ బూత్‌లలో 4,690 ఓట్లు ఉండగా, 3,430 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. పట్టభద్రులు పోలింగ్ నెంబర్ 39లో 881 ఓట్లకు గాను 725 ఓట్లు (82.29 శాతం), 40వ బూత్‌లో 893 ఓట్లకు గాను 704 ఓట్లు(78.8), 41వ బూత్‌లో 925 ఓట్లకు గాను 695 ఓట్లు (75.3శాతం), 42వ బూత్‌లో 842 ఓట్లకు గాను 573 ఓట్లు (68శాతం), 43వ బూత్‌లో 1149 ఓట్లకు గాను 733 ఓట్లు పోలయ్యాయి. టీచర్ల పోలింగ్ బూత్ 23లో 480 ఓట్లకు గాను 439 ఓట్లు 91శాతం పోలైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల తీరును అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీదేవి పరిశీలించారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు**

ఎమ్మెల్సీ ఎన్నికలను ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పరిశీలించారు. ఎన్నికల జరుగుతున్న తీరును, పోలింగ్ శాతం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంతరాలు జరగకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, వైస్ చైర్మన్లు పులికాంతి గోవర్ధన్‌రెడ్డి, మాణిక్యరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగుసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, కాసుల గురవయ్య, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కేఅబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితాప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎం ప్రసాద్ రెడ్డి, ఏపీమెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి తదితరులు వేర్వేరుగా తమ ఓటు హక్కును కనిగిరిలో వినియోగించుకున్నారు.

**సీఎస్‌పురం:** పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 978 ఉండగా 637 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యాయుల ఓట్లు 46 ఉండగా 45 ఓట్లు పోలయ్యాయి. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పోలింగ్ జరగుతున్న తీరును పరిశీలించారు. దిశ డీఎస్పీ పల్లపురాజు, సీఐ కె. శ్రీనివాసరావు, ఎస్సైలు పి.అనీల్‌కుమార్, రామిరెడ్డి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కావలి నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కుటుంబసభ్యులతో కలిసి పట్ట భద్రుల ఓటును వేశారు. కదిరి బాబూరావుతో పాటు ఆయన సతీమణి రాణి, కుమార్తె శిల్పాలు పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**వెలిగండ్ల:** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ బూత్‌లలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా జరిగాయి. పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి మొత్తం 920 ఓట్లు ఉండగా 654 (71 శాతం) మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 40 ఓట్లు ఉండగా 38 (95 శాతం) మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, సీఐ కె. శ్రీనివాసులు, ఎస్సై పి.శివనాగరాజులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. వీఆర్‌ఓలు బెంజిమెన్, పద్మనాభం, రూట్ ఆఫీసర్ కాశీరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుర్రా సాయంత్రం వెలిగండ్లకు వచ్చి పోలింగ్ సరళి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరెకటిక కార్పొరేషన్ చైర్మెన్ దాదా లక్ష్మీకుమారి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ టి.మేరిపుష్ప, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి.దేవసహాయం, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్. కేలం అంకిరెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, యెలికె రమణయ్య, యెలికె నారాయన, కె. వెంకట్రామయ్యలు పాల్గొన్నారు.

**పామూరు:** పామూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 4 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి ఒక పోలింగ్ కేంద్రంలో మొత్తం 128 ఓట్లకు గాను 125 మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా పోలైన ఓట్లు 97.66 శాతంగా ఉంది. అదే విధంగా 3 పట్టభద్రుల పోలింగ్‌బూత్‌ల్లో 2371 మంది ఓటర్లకు గాను 1663 మంది ఓటుహక్కును వినియోగించుకోగా పోలైన ఓట్లు 70.14 శాతంగా నమోదైనట్లు జోనల్ ఆఫీసర్ బి.రవి, తహసీల్దార్ బిఆర్‌ఎల్‌వి.ప్రసాద్‌లు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ కాటూరి శ్రీనివాసరావు, ఎస్సై కె.సురేష్‌యాదవ్‌లు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

**హనుమంతునిపాడు:** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముఇగిశాయి. పట్టభద్రులు ఓట్లు 632 ఉండగా 458 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయుల ఓట్లు 21 మంది ఉండగా 20 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జి.కృష్ణపావని గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పీసీపల్లి:** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 805 మంది పట్టభద్రులు ఉండగా 566 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 32 మంది ఉపాధ్యాయులు ఉండగా 30 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఓటర్లు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎన్నికల సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. సీఐ పాపారావు, ఎస్సై నాగేశ్వరరావులు పోలింగ్‌ను పర్యవేక్షించారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ ఓటింగ్ సరళిని పరిశీలించారు.



ఓటుహక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ గఫార్



వెలిగండ్లలో ఓటుహక్కును వినియోగించుకున్న ఆరెకటిక కార్పొరేషన్ చైర్మెన్ దాదా లక్ష్మీకుమారి



ఓటు వేయడానికి వచ్చిన పట్టభద్రులు



పామూరులో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న పట్టభద్రులు

# వెల్లువెత్తిన ఓటర్ చైతన్యం



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ శోభిక



భద్రతను పర్యవేక్షిస్తున్న డీఎస్పీ కండే శ్రీనివాసులు

- 72.09 శాతంగా నమోదైన పోలింగ్
- 700 టీచర్స్ ఓట్లకు గాను 673 ఓట్లు పోల్
- గతంతో పోల్చితే భారీగా ఓటింగ్‌శాతం పెరిగిందంటున్న రాజకీయ పార్టీలు
- ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

**కందుకూరు:** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పోలింగ్ సరళి కొనసాగింది. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలతో పోల్చుకుంటే ప్రస్తుత ఎన్నికల్లో ఓటర్ చైతన్యం వెల్లువెత్తింది. ఎప్పుడూ లేని విధంగా పట్టభద్రులు ఓట్లు వేసేందుకు భారీగా తరలివచ్చారు. అదే సందర్భంలో ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటుహక్కును భారీగా ఉపయోగించుకున్నారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకోవడం పోలింగ్‌శాతం భారీగా నమోదైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సంబంధించి 72.09 పోలింగ్‌శాతం నమోదు కాగా, టీచర్స్‌కు సంబంధించి 96.14 పోలింగ్ శాతం నమోదైంది.

**భారీగా తరలివచ్చిన ఓటర్లు**

ఉదయం 8గంటల నుంచి ఓటు వేసేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చారు. పట్టణంలోని స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ కట్టారు. ఉదయం 10గంటల వరకు పోలింగ్ కాస్త మందకొడిగా సాగినా..ఆ తరువాత ఒక్కసారి ఓటర్లు పెద్ద సంఖ్యలో వచ్చారు. సాయంత్రం 4 గంటలు దాటిన తరువాత కూడా క్యూల్లో నిలబడ్డారు. 4 గంటల తరువాత ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అధికారులు పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించకపోవడం నిరుత్సాహంతో వెనుదిరగాల్సి వచ్చింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో రావడంతో కేంద్రాల వద్ద రద్దీ వాతావరణం ఏర్పడింది. భారీగా క్యూల్లో నిలబడడంతో ఓటు వేసేందుకు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డివిజన్ పరిధిలోని మొత్తం 17 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి పరిధిలో 14,505 పట్టభద్రుల ఓట్లు ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 10,457 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌శాతం 72.09గా నమోదైంది. గతంలో జరిగి ఏ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ స్థాయిలో ఓటు శాతం లేదని అధికారులు చెప్తున్నారు. ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి 7పోలింగ్ కేంద్రాల్లో 700 ఓట్లు ఉండగా 673 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 96.14శాతం పోలింగ్‌శాతంగా నమోదైంది. ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటు వేసిన ఎమ్మెల్యే మానుగుంట**

ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పట్టభద్రుల ఓటును బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ ఓటర్ మాదిరి క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, ప్రభుత్వానికి అనుకూలంగా పోలింగ్ సరళి ఉంటుందన్నారు. ఖచ్చితంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రశాంతంగా పోలింగ్ జరగడం సంతోషకరమన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, సబ్‌కలెక్టర్ శోభిక పరిశీలించారు. పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ కండే శ్రీనివాసులు, సీఐ వెంకట్రావ్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## సెమీఫైనల్స్‌లో అత్యధిక మెజారిటీ ఖాయం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

**సింగరాయకొండ:** సెమీఫైనల్స్ లాంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించడం ఖాయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా సింగరాయకొండ, టంగుటూరు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించానన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక మెజారిటీ సాధించటానికి కృషి చేశారన్నారు. సెమీ ఫైనల్స్‌లో చూపించిన ఉత్సాహంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల ఫైనల్స్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో, సమన్వయంతో కొండపి గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, సింగరాయకొండ, టంగుటూరు జేసీఎస్ అధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు, చింతపల్లి హరిబాబు, షేక్ సలీంబాషా, షేక్ సలీం, షేక్ పటేల్, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, రాయి రమేష్, ఎస్ఎల్ కుమార్, షేక్ కరీం, రావినూతల అంకయ్య, శ్రీహరిరెడ్డి, పఠాన్ రియాజ్, షేక్ ఆబిద్‌అలీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు బేఖాతరు

- ఎమ్మెల్యే స్వామి తీరుపై వైఎస్సార్ సీపీ నేతల ఆగ్రహం



వాట్సప్ గ్రూపులో టీడీపీ నేతలు షేర్ చేసిన ఎమ్మెల్యే స్వామి ఫొటో

**టంగుటూరు:** కొండపి టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి ఎన్నికల కమిషన్ నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘించారు. తన అనుచరులతో కలిసి టంగుటూరు పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరించారు. పోలింగ్ బూత్‌లోకి సెల్‌ఫోన్ తీసుకెళ్లి ఫొటోలు తీయించుకుని వాట్సప్ గ్రూపుల్లో పెట్టడం గమనార్హం. ఎమ్మెల్యే స్వామి తీరుపై వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మండిపడ్డారు.

## పొగాకు గరిష్ట ధర రూ. 200

**టంగుటూరు:** స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో పొగాకు గరిష్ట ధర రూ. 200 పలికింది. టంగుటూరు, వావిలేటిపాడు, సాదువారిపాలెం, గ్రామాలకు చెందిన రైతులు 804 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 665 బేళ్లను కొనుగోలు చేసి 109 బేళ్లను తిరస్కరించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**టంగుటూరు:** సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్‌సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఎం నిడమానూరు, కారుమంచి, మర్లపాడు, పొందూరు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్‌సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.99 వేలు

**సీఎస్‌పురం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.99,439 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.57,140, స్వామి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.28,920, స్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.13,379 వచ్చినట్లు చెప్పారు.

**కొండపి నియోజకవర్గంలో పట్టభద్రుల ఓట్ల పోలింగ్**

| మండలం | పట్టభద్రుల ఓటర్లు | పోలైనవి | ఓటింగ్ శాతం |
|---|---|---|---|
| కొండపి | 1500 | 1125 | 72 |
| సింగరాయకొండ | 2,309 | 1,735 | 75.14 |
| జరుగుమల్లి | 1,468 | 1,077 | 73.36 |
| టంగుటూరు | 2805 | 2018 | 71.94 |
| మద్దిపూడి | 733 | 505 | 68.89 |
| పొన్నలూరు | 1213 | 913 | 75.26 |

**కొండపి నియోజకవర్గంలో టీచర్ ఓట్ల పోలింగ్**

| మండలం | టీచర్ ఓటర్లు | పోలైనవి | ఓటింగ్ శాతం |
|---|---|---|---|
| కొండపి | 52 | 50 | 96.15 |
| సింగరాయకొండ | 206 | 189 | 91.70 |
| జరుగుమల్లి | 44 | 43 | 97.72 |
| టంగుటూరు | 130 | 110 | 84.62 |
| మద్దిపూడి | 18 | 15 | 83.33 |
| పొన్నలూరు | 31 | 27 | 87 |



సింగరాయకొండలో బారులుదీరిన ఓటర్లు

# కొండపిలో ప్రశాంతంగా పోలింగ్



టంగుటూరులో పోలింగ్ సరళి పరిశీలనకు వచ్చిన వరికూటి అశోక్‌బాబు



పొన్నలూరులో చిన్నారిని లాలిస్తున్న మహిళా పోలీస్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు



దివ్యాంగుడిని వీల్ చైర్లో తీసుకొస్తున్న సీఐ రంగనాథ్

**కొండపి:** తూర్పు రాయలసీయ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు కొండపి నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. కొండపిలోని జూనియర్ కళాశాలలోని 3 బూత్‌లతో పోలింగ్ సజావుగా సాగినట్లు ఏఈఆర్‌ఓ టి.సింగారావు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**సింగరాయకొండ:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓటు వేసేందుకు పట్టభద్రులు, టీచర్లు క్యూకట్టారు. కొంతమంది ఓటర్లు చివరి నిమిషంలో బూత్ వద్దకు పరుగులు తీశారు. సీఐ దాచేపల్లి రంగనాథ్ బందోబస్తును పర్యవేక్షించారు. పోలింగ్ సరళిని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పరిశీలించారు.

**జరుగుమల్లి:** మండలంలో పోలింగ్ ప్రక్రియను తహసీల్దార్ షేక్ నయీమ్ అహ్మద్ పర్యవేక్షించారు. ఎస్సై వి వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

**టంగుటూరు:** టంగుటూరులో మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత ఊపందుకుంది. పోలింగ్ నిర్వహణను ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీ విక్రం శ్రీనివాస్, ఎన్నికల అధికారి, పీఆర్ డీఈ రవి, తహసీల్దార్ చిరంజీవి పరిశీలించారు. ఎస్సై ఖాదర్‌బాషా తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పరిశీలించారు.

**మద్దిపూడి:** స్థానిక మండల పరిషత్ కార్యాలంలో పోలింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు వై.రమేష్, నాగార్జునరెడ్డి, డీటీ జగదీష్ పర్యవేక్షించారు. దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో కొండపి సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఎ.అంకమ్మరావు బందోబస్తు నిర్వహించారు. మద్దిపూడి డాక్టర్ సంగీత ఆధ్వర్యంలో క్యాంపు ఏర్పాటు చేశారు.

**పొన్నలూరు:** పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ ప్రశాంతంగా సాగేలా ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, కొండపి సీఐ శ్రీనివాసరావు, స్థానిక తహసీల్దార్ శైలేంద్రకుమార్, ఎస్సై డి.రాజారావు పర్యవేక్షించారు.



కొండపిలో క్యూలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లు



మద్దిపూడిలో దివ్యాంగ టీచర్‌కు సాయం చేస్తున్న ఎస్సై



టంగుటూరులో క్యూలో వేచిఉన్న ఓటర్లు

# ప్రశాంతంగా పోలింగ్

**గుడ్లూరు:** తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికలకు సోమవారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. గుడ్లూరులో 74.29 పోలింగ్ శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఓట్లు 50 గాను 50 ఓట్లు పోలు అయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. 10 గంటలు వరకు మందకొండిగా సాగిన పోలింగ్ 10:30 తరువాత ఓటర్లు క్యూలైన్సులో బారులు తీరారు. పోలింగ్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టరు కూర్మనాథ్ పరిశీలించారు. ఎస్పీ సీహెచ్. విజయరావు కేంద్రాలను పరిశీలించి ఓటర్లను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని ఎలువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మకంగా ఉన్న 26 కేంద్రాల వద్ద ఆర్మ్‌డ్ ఫోర్స్‌ను నియమించామన్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ప్రసాద్, కందుకూరు డీఎస్పీ కండె శ్రీనివాసరావు, సీఐ సుబ్బారావు, తహసీల్దార్ సూర్యానారాయణ సింగ్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు వద్ద సీఐ సుబ్బారావు, ఎస్సై ప్రసాదరెడ్డిలు తమ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఉలవపాడు:** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రులకు సంబంధించి రెండు బూత్‌లను ఏర్పాటుచేశారు. మండల పరిధిలో మొత్తం 2111 ఓట్లు ఉండగా 1514 ఓట్లు పోలై 71.5 శాతం ఓట్లు నమోదయ్యాయి. ఉపాధ్యాయులకు సంబంధించి 94 ఓట్లకు గాను 89 ఓట్లు పోలయ్యాయి.95 శాతం నమోదైంది. ఎన్నికల ప్రక్రియను జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ పరిశీలించారు. నాలుగు గంటల తరువాత కూడా 200 మంది క్యూలో ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. ఎన్నిక ప్రక్రియ జరుగుతున్న సమయంలో కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఇంటూరి నాగేశ్వరరావు నేరుగా పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చాడు. పీఓ వెంటనే లోపలికి రావద్దు అని బయటకు పంపించారు.



గుడ్లూరులో దివ్యాంగుడిని తీసుకువెళుతున్న సీఐ

**లింగసముద్రం:** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక కేఆర్‌జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఓటు హక్కులను వినియోగించుకున్నారు. 10 గంటల నుంచి ఓటర్లు రావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. జేసీ కూర్మనాథ్ మధ్యాహ్న సమయంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఉపాధ్యాయ ఓటర్లు 61 ఉండగా 60 ఓట్లు పోలయ్యాయి. పట్టబద్రుల ఓట్లు 1478 ఉండగా 1050 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నెల్లూరు డీఎస్పీ సురేష్, గుడ్లూరు సీఐ సుబ్బారావు, ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు బందోబస్తును పర్యవేక్షించారు.

**వలేటివారిపాలెం:** మండలంలో పట్టభద్రుల ఓట్లు 1419 ఉండగా 1063 ఓట్లు పోలై 73 శాతం నమోదైంది. ఉపాధ్యాయుల ఓట్లు 36 ఉండగా 35 పోలై 97.2 శాతం నమోదైంది. పోలింగ్ ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు వలేటివారిపాలెంలో వినియోగించుకున్నారు.



గుడ్లూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ విజయరావు



ఉలవపాడులో 4 గంటల తరువాత కూడా భారీగా క్యూలైన్లలో ఓటర్లు



ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న జేసీ



లింగసముద్రంలో బారులు తీరిన పట్టభద్రులు



ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు